రంజాన్ వేళలు



	ఇఫ్తార్(సోమవారం)	సెహరీ(మంగళవారం)
కర్నూలు	6:36 (సాయంత్రం)	4:50 (ఉదయం)
ఎమ్మిగనూరు	6:33 (సాయంత్రం)	5:02 (ఉదయం)
ఆదోని	6:37 (సాయంత్రం)	4:50 (ఉదయం)



విక్టరీ సింబల్ చూపుతున్న మహిళ







బైక్‌పై ఉత్సాహంతో..



టీడీపీ జెండాలతో..



జన ప్రభంజనం

- ఎమ్మిగనూరులో టెక్స్‌టైల్ పార్కు నిర్మిస్తా
- సీమ ప్రాజెక్టులు పూర్తి చేసే బాధ్యత నాది
- కృష్ణా జలాలు ఎత్తిపోసి కర్నూలు జిల్లాలో ప్రతి ఎకరాకు సాగు నీరిస్తా
- బీసీలకు అండగా టీడీపీ
- ఎమ్మిగనూరు ప్రజాగళం సభలో టీడీపీ అధినేత చంద్రబాబు
- భగభగమండే ఎండను సైతం లెక్క చేయని పసుపు సైన్యం

కర్నూలు, మార్చి 31(ఆంధ్రజ్యోతి)/ఎమ్మిగనూరు/ఎమ్మిగనూరు టౌన్/ రూరల్: భగభగమండే ఎండలను సైతం లెక్కచేయలేదు. అధినేత చంద్రబాబు ప్రసంగాన్ని ఆలకించాలని.. మే 13న జరిగే కురుక్షేత్రంలో విజయోత్సవ శంఖారావం పూరించాలని వెల్లువలా తరలి వచ్చిన జనంతో ఎమ్మిగనూరు పురవీధులు జన ప్రభంజనంలా మారాయి. జనమా.. బంతిపూల వనమా అన్నట్లుగా ఎటు చూసినా పసుపు సైనికులే. ఎల్లో సింహాలై సైకో జగన్ విధ్వంస పాలనను అంతం చేసేందుకు అశేష జనవాహినిలా జనం తరలివచ్చారు. ఈ సభ టీడీపీ శ్రేణుల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపింది. సార్వత్రిక ఎన్నికలను పురస్కరించుకొని తెలుగు తమ్ముళ్లు, ఓటర్లను సన్నద్ధం చేసేందుకు టీడీపీ అధినేత, మాజీ సీఎం చంద్రబాబు ప్రజాగళం యాత్రకు శ్రీకారం చుట్టారు. ఐదో రోజు ఆదివారం ఎమ్మిగనూరులో ప్రజాగళం యాత్ర సాగింది. జన దండయాత్రగా ముందుకు కదిలింది. ఎటు చూసినా పసుపుజెండాల రెపరెపలే. టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి చంద్రబాబు ప్రసంగించారు. ఓవైపు ప్రజలకు నేనున్నానంటూ భరోసా ఇస్తూ.. మరో వైపు జగన్ పాలన అకృత్యాలను ఎండగడుతూ.. కేంద్ర, రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం రానుందని రాష్ట్రాన్ని, రాయలసీమ ప్రాంతం, కర్నూలు జిల్లాను ఏవిధంగా అభివృద్ధి చేయబోతున్నదీ వివరించారు. సూపర్ సిక్స్ పథకాల ద్వారా పేదలను సంపన్నులను చేసే మహోన్నత లక్ష్యాన్ని వివరిస్తూ ఆద్యంతం ఆసక్తిగా చంద్రబాబు ప్రసంగం సాగింది. చంద్రబాబు ప్రసంగిస్తున్నంత సేపు యువత ఉత్సాహంతో సీఎం..సీఎం..అంటూ కేరింతలు కొట్టారు. సైకో పోవాలి.. సైకిల్ రావాలి అంటూ నినాదాలు చేశారు. మండుటెండల్లో సైతం మూడుగంటలు జనం ఓపికతో ప్రసంగాన్ని ఆలకించారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు బీటీ నాయుడు, ఎమ్మిగనూరు టీడీపీ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి, కర్నూలు ఎంపీ అభ్యర్థి పంచలింగాల బస్తిపాడు నాగరాజుల ఆధ్వర్యంలో జరిగిన సభలో చంద్రబాబు ఉత్తేజిత ప్రసంగం కొనసాగించారు. ఆయన ఇలా మాట్లాడారు..

ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నావు?

మద్యం దశల వారిగా నిషేధించి 2024లో మీ ముందుకు ఓట్లు అడిగేందుకు వస్తానని జగన్ మాట ఇచ్చారు. మద్యం నిషేధించకపోగా టీడీపీ ప్రభుత్వంలో రూ.60 ఉన్న క్వార్టర్ మద్యం రూ.200 పెంచారు. రూ.140 ఎవరి జేబులోకి వెళ్లోంది. రోజు ఒక క్వార్టర్ తాగితే ఏడాదికి రూ.30 వేలు, రెండు క్వార్టర్లు తాగితే రూ.60వేలు జగన్ ఖాతాలోకి వెళ్తున్నాయి. జేబులు కొల్లగొట్టడమే కాకుండా ఆరోగ్యం నాశనం అయ్యేలా చేస్తున్నారు. ఆడవారి తాళిబొట్లు తెంచేస్తున్న జగన్ ఏ మొహం పెట్టుకొని ఓట్లు అడిగేందుకు వచ్చావంటూ ప్రజలే నిలదీస్తున్నారని చంద్రబాబునాయుడు అన్నారు. ఈ సమావేశంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు బీటీ నాయుడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కర్నూలు ఎంపీ డాక్టర్ సంజీవకుమార్, కర్నూలు ఎంపీ అభ్యర్థి పంచలింగాల బస్తిపాటి నాగరాజు, ఎమ్మిగనూరు, మంత్రాలయం, పత్తికొండ, ఆలూరు, కోడుమూరు టీడీపీ అభ్యర్థులు బీవీ జయనాగేశ్వరరెడ్డి, మాధవరం రాఘవేంద్రరెడ్డి, కేఈ శ్యాంబాబు, బి. వీరభద్రగౌడు, బొగ్గుల దస్తగిరి, ఆదోని బీజేపీ అభ్యర్థి పి.వి పార్థసారథి, ఆదోని టీడీపీ ఇన్‌చార్జి కె.మీనాక్షినాయుడు, కోడుమూరు మాజీ ఇన్‌చార్జి విష్ణువర్థన్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు కునిగిరి నీలకంఠ, మాచాని సోమనాథ్‌లు చంద్రబాబును కలిశారు.

ప్రతి ఎకరాకు కృష్ణా జలాలు

కర్నూలు జిల్లా తుంగభద్ర నీటిపైనే ఆధార పడాలి. గోదావరి జలాలను కృష్ణాకు ఎత్తిపోసి.. కృష్ణా జలాలను ఎత్తిపోసి కర్నూలు జిల్లాలో ప్రతి ఎకరాకు సాగునీరు ఇచ్చే లక్ష్యంగా ప్రాజెక్టులు పూర్తిచేస్తాం. మన ప్రభుత్వంలో ఆర్డీఎస్, వేదవతి ప్రాజెక్టు, గుండ్రేవులు ప్రాజెక్టులు ఇస్తే జగన్ నిర్వీర్యం చేశారు. బీవీ మోహన్‌రెడ్డి మంత్రిగా ఉండగా గురురాఘవేంద్ర ప్రాజెక్టు కోసం పరితపించారు. నిధులు తెచ్చి ఆ ప్రాజెక్టు పూర్తి చేస్తే ఈ జగన్ నిర్వహణకు నిధులు ఇవ్వక నిర్వీర్యం చేశారు. మన ప్రభుత్వం రాగానే ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తాం. ఈ ప్రాంతంలో కరువు, వలసల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటాం.

ఎమ్మిగనూరులో టెక్స్‌టైల్ పార్కు

ఎమ్మిగనూరు అంటే గుర్తుకు వచ్చేది చేనేతలే. చేనేతల ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలని మన ప్రభుత్వం టెక్స్‌టైల్ పార్కు ఇచ్చి వంద ఎకరాల భూమి కేటాయిస్తే జగన్ ప్రభుత్వం వచ్చి రద్దు చేసింది. మళ్లీ మన ప్రభుత్వం రాగానే టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటు చేస్తాం. చేనేతలకు చేతిమగ్గం ఉంటే 200 యూని ట్లు, మర మగ్గం ఉంటే 500 యూనిట్లు ఉచిత కరెంట్ ఇస్తాం. చేనేతల కార్పోరేషన్ ద్వారా ఆర్థిక సాయం అందిస్తాం. వారి అభ్యున్నతి కోసం టీడీపీ అండగా ఉంటుంది.

వాల్మీకుల్ని ఎస్టీ.. కురువ, బుడగ జంగాలను ఎస్సీలుగా

వాల్మీలకు ఎస్టీలుగా, కురవ, బుడగ జంగాలను ఎస్సీలుగా మార్చేందుకు టీడీపీ కట్టుబడి ఉంది. ఎస్సీ వర్గీకరణ ద్వారా మాదిగలకు న్యాయం చేశాం. మాదిగ, మాల, రెల్లి వర్గాలకు టీడీపీ అన్ని విధాలుగా అండగా ఉంటుంది. ఆర్థిక, సామాజికంగా ముందుకు తీసుకొచ్చేందుకు టీడీపీ అండగా ఉంటుంది. టీడీపీ డీఎన్ఏలోనే బీసీ ఉంది. బలహీన వర్గాల అభ్యున్నతి కోసం టీడీపీ పాటు పడుతుంది. బీసీ డిక్లరేషన్ పక్కాగా అమలు చేసి బీసీలను ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో ముందుకు తీసుకువస్తాం. ఈ ఎన్నికల్లో మంత్రాలయంలో వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన రాఘవేంద్రరెడ్డికి, ఆలూరులో వీరశైవలింగాయత్‌కు చెందిన వీరభద్రగౌడుకు, పత్తికొండలో ఈడిగ సామాజిక వర్గానికి చెందిన మాజీ డిప్యూటీ సీఎం కుమారుడు కేఈ శ్యాంబాబుకు టీడీపీ టికెట్లు ఇవ్వగా, మిత్ర పక్షం బీజేపీకి ఆదోని సీటు ఇస్తే ఆ పార్టీ వాల్మీకి చెందిన డాక్టర్ పీవీ పార్థసారధికి టికెట్ ఇచ్చాం. సామాజిక న్యాయం అంటే ఇది.







చంద్రబాబుకు స్వాగతం పలికేందుకు..

ప్రాజెక్టులు నిర్మించాలి

కర్నూలు జిల్లాలో టీడీపీ ప్రభుత్వ హయాంలో ఆర్డీఎస్, వేదవతి, గుండ్రేవుల ప్రాజెక్టులు ఇస్తే జగన్ నిర్వీర్యం చేశారు. మన ప్రభుత్వం వచ్చాక వాటిని పూర్తి చేయాలి. అసంపూర్తిగా ఉన్న ఉర్దూ యూనివర్సిటీ ని నిర్మించాలి, స్టేట్ క్యాన్సర్ యూనిట్‌కు అవసరమైన పరికరాలు అందించాలి. కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రిని ఎయిమ్స్ తరహాలో అభివృద్ధి చేయాలి. కర్నూలు జిల్లాలో కరువు నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి. ఎమ్మిగనూరులో టెక్స్‌టైల్ పార్కు, పత్తికొండలో టమోటా జూస్ ఫ్యాక్టరీలను ఏర్పాటు చేయాలి.

- బస్తిపాటి నాగరాజు, టీడీపీ ఎంపీ అభ్యర్థి

బీవీ..మాచాని కుటుంబాలతోనే ఎమ్మిగనూరు అభివృద్ధి

ఎమ్మిగనూరు అభివృద్ధి అనగానే గుర్తుకు వచ్చేది మాచాని, బీవీ కుటుంబాలే. నాడు మాచాని సోమప్ప, శివన్న ఆ తర్వాత మా తండ్రి దివంగత బీవీ మోహన్‌రెడ్డి హయాంలోనే అభివృద్ధి జరిగింది. వారి వారసులుగా నేను..మాచాని సోమనాథ్ కలసి మళ్లీ అభివృద్ధికి శ్రీకారం చుడతాం. ఎమ్మిగనూరు తాగునీటి సమస్య పరిష్కారం కోసం రూ.145 కోట్లతో గాజులదిన్నె నుంచి పైపులైన్ తెచ్చాం. గుడేకల్లు దగ్గర ఎస్ఎస్ ట్యాంకు కోసం 90 ఎకరాలు కేటాయిస్తే ఆ భూముల్లో వెంచర్లు వేసి అమ్ముకున్నారు. రాష్ట్రాన్ని దోచుకోవడానికి మళ్లీ వస్తున్నారు. వారిని తరిమికొట్టి టీడీపీ-జనసేనా-బీజేపీ కూటమిని గెలిపించేందుకు ప్రజలు సిద్ధమయ్యారు.

-బీవీ జయనాగేశ్వరరెడ్డి, టీడీపీ అభ్యర్థి

రాష్ట్రాన్ని స్వర్ణయుగం వైపు నడిపించే సారథి చంద్రబాబు

జగన్మోహన్‌రెడ్డి విధ్వంసకర, అసమర్థ, అవినీతి పాలనతో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారు. కనుచూపుమేరలో అభివృద్ధి కనిపించడంలేదు. సంక్షేమం పేరిట గారడిమాటలే తప్ప వాస్తవ సంక్షేమం లేదు. రివర్స్ టెండరింగ్ అంటూ పాలన వ్యవస్థే కాకుండా ప్రజల బతుకులు కూడా రివర్స్ చేసిన ఘనుడు జగన్. నవ్యాంధ్రను మళ్లీ గాడిలో పెట్టి సుసంపన్నరాష్ట్రంగా తీర్చిదిద్ది పేదల బతుకుల్లో వెలుగులు తీసుకువచ్చే నవ్యాంధ్ర బస్సుకు డ్రైవర్ చంద్రబాబు నాయుడు. ఆయనే ఈ రాష్ట్రాన్ని స్వర్ణయుగంవైపు నడిపించే సారథి.

- బీటీ నాయుడు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు

ఘోర రోడ్డు ప్రమాదం

- ఇద్దరు కూలీలు మృతి
- 11 మందికి గాయాలు
- మరో ఇద్దరి పరిస్థితి విషమం..



ఆదిలక్ష్మి (ఫైల్)



అనాథలైన చిన్నారులు

మద్దికెర, మార్చి 31: మద్దికెరలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు కూలీలు మృతి చెందారు. ఈ ఘటన ఆదివారం జరిగింది. మిరపకాయలు తెంపే కూలి పనికి వెళ్లిన వారు ఇంటికి చేరుకోడానికి ఎక్కిన టాటా ఏసీ టైరు పేలి ఈ ప్రమాదం జరిగింది. ఆదిలక్ష్మి (50), సంజమ్మ (40) అక్కడికక్కడే మృతి చెందారు. మరో 11 మందికి తీవ్ర గాయాలయ్యాయి. మద్దికెర గ్రామానికి చెందిన ఆదిలక్ష్మి, సంజమ్మ, సాగప్ప, హారిక, రాధమ్మ సహా ఇరవై మంది కూలీలు చిప్పగిరి మండలంలో మిరపకాయలు తెంపే కూలి పనికి రోజులాగే ఓ అద్దె వాహనంలో వెళ్లారు. అక్కడ పనులు ముగించుకొని తిరిగి గ్రామానికి వస్తుండగా మధ్యాహ్నం 2గంటల ప్రాంతంలో మద్దికెర గ్రామ శివారులోని మూలింటి వారి పొలం వద్ద టాటా ఏసీ వాహనం ముందు టైరు పేలిపోయి అదుపు తప్పి పొలాల్లో ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వాహనంలో ఉన్న 20 మంది కూలీలు ఎగిరిపడ్డారు. అందులో ఆదిలక్ష్మి, సంజమ్మ అక్కడికక్కడే మృతి చెందారు. బండి సాగప్ప, గూడిగ లక్ష్మి, సావిత్రమ్మ, కురువ లక్ష్మి, మున్ని, నిర్మల, హారిక, రాధమ్మలకు తీవ్ర గాయాలయ్యాయి. వారిని గుంతకల్లు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. హారిక, రాధమ్మలను మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తరలించారు. వీరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గ్రామంలో ఉపాధి పనులు, వ్యవసాయ పనులు లేక ప్రతిరోజు దాదాపు 300 మంది మిరపకాయల శుద్ధి పరికి బాడుగ వాహనంలో బయల్దేరుతున్నారు. ఈ ఘోర రోడ్డు ప్రమాదం జరిగాక స్థానికులు భారీగా తరలివచ్చారు. ఎస్ఐ రమేష్‌బాబు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి పోస్టుమార్టం నిమిత్తం మృతులను ఆసుపత్రులకు తరలించారు.

అవ్వ మరణంతో అనాథలైన చిన్నారులు

కుటుంబ కలహాలతో తండ్రి దూరమయ్యాడు.. కన్నతల్లి అకాల మరణం చెందింది. అవ్వ ఆదిలక్ష్మి సంరక్షణలో ఇద్దరు చిన్నారులు ఉంటున్నారు. ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో అవ్వ ఆదిలక్ష్మి చనిపోయింది. చిన్నారులు ప్రణితారెడ్డి, దీక్షితారెడ్డి అనాథలయ్యారు.



ప్రమాదం స్థలంలో గుమికూడిన జనం

పత్తి రైతుపై పిడుగు

- ప్యాకెట్‌పై అదనంగా రూ.11 పెంపు?
- జిల్లా రైతులపై రూ.2.50 కోట్ల భారం

కర్నూలు(అగ్రికల్చర్), మార్చి 31: పత్తి విత్తనాల కంపెనీల యజమానులు మరోసారి భారం మోపనున్నాయి. పాలకుల మీద ఒత్తిడి తెచ్చి విత్తన ధరను పెంచుకునేందుకు ఆమోదం తీసుకున్నాయి. గత సంవత్సరం ఒక ప్యాకెట్ పత్తి విత్తనాలు (450 గ్రాముల) ధర రూ.853గా ప్రభుత్వం నిర్ణయించింది. విత్తన కంపెనీల యాజమాన్యాల ఒత్తిడిపై రాబోయే ఖరీఫ్ సీజన్‌లో పత్తి పంటను సాగు చేసే రైతులపై భారాన్ని మోపే విధంగా రెండు రోజుల కిందట పాలకులు నిర్ణయం తీసుకున్నారు. వచ్చే ఖరీఫ్ నుంచి సంచి పత్తి విత్తనాల ధరను రూ.864కు పెంచేశారు. గత సంవత్సరంతో పోలిస్తే ప్యాకెట్‌పై రూ.11 అదనంగా పెరిగింది. ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఏటా ఖరీఫ్ సీజన్‌లో 2.60 లక్షల హెక్టార్లలో పత్తి పంటను రైతులు సాగు చేస్తున్నారు. రాష్ట్రంలోనే అత్యధిక విస్తీర్ణంలో పత్తి పంటను సాగు చేసే జిల్లాగా కర్నూలు, నంద్యాల గుర్తింపు పొందాయి. ప్రతి సంవత్సరం పత్తి విత్తనాల ధరను యాజమాన్యాలు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి పెంచుకోవడంలో విజయం సాధిస్తున్నాయి. ఒక ప్యాకెట్‌పై అదనంగా పెంచిన ధర రూ.11 లెక్కవేస్తే.. 22 లక్షల ప్యాకెట్ల మీద దాదాపు రూ.2.50 కోట్ల అదనపు భారాన్ని పత్తి రైతులు భరించాల్సి వస్తోంది.

ఉత్తర్వులు రాలేదు: వరలక్ష్మి, వ్యవసాయ శాఖ జేడీ

కేంద్ర ప్రభుత్వం పత్తి విత్తనాల ధరలను పెంచినట్లు తెలిసింది. అధికారికంగా మాకు ఉత్తర్వులు రాలేదు. వచ్చిన వెంటనే ఆ ధరలు అమలయ్యేలా చర్యలు తీసుకుంటాం.

ఉగాది ఏర్పాట్ల పరిశీలన



ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఈవో పెద్దిరాజు

శ్రీశైలం, మార్చి 31: శ్రీశైలం క్షేత్రంలో ఏప్రిల్ 6 నుంచి 10వ తేదీ వరకు ఉగాది మహోత్సవాలను దేవస్థానం వైభవంగా నిర్వహించనుంది. కర్ణాటక, మహారాష్ట్ర, ఇతర ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు క్షేత్రాన్ని సందర్శించే అవకాశం ఉన్నందున విస్తృత ఏర్పాట్లను చేపట్టింది. ఆదివారం ఆలయ కార్యనిర్వహణాధికారి డి. పెద్దిరాజు సంబంధిత అధికారులతో కలిసి క్షేత్రంలోని పలు ప్రదేశాలను పర్యటించారు. ఇందులో భాగంగా యాంపీ థియేటర్, మల్లమ్మ కన్నీరు, పలు ఉద్యానవనాలు, పార్కింగ్ ప్రదేశాలు, వలయ రహదారి మొదలైన చోట్ల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ రోజురోజుకూ ఎండ తీవ్రత అధికమవుతోందని, క్షేత్ర పరిధిలో మరిన్ని చలువ పందిర్లు వేయాలని అధికారులను ఆదేశించారు. మంచినీటికి ఇబ్బంది పడకుండా నిరంతరం నీటి సరఫరాకు చర్యలు చేపట్టాలని సూచించారు. భక్తులకు సేవలందించే స్వచ్ఛంద సేవా సంస్థలకు దేవస్థానం తరపున సహాయ సహకారాలు అందించాలన్నారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వి. రామకృష్ణ, ఇన్‌చార్జి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు సుబ్బారెడ్డి, చంద్రశేఖరశాస్త్రి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

నగరానికి దాహం

- నేటి నుంచి రోజు విడిచి రోజు నీటి సరఫరా
- అడుగంటిన భూగర్భ జలాలు

నీరు లేక వెలవెలబోతున్న సుంకేసుల జలాశయం



కర్నూలు(న్యూసిటీ), మార్చి 31: గత సంవత్సరం వర్షాలు లేకపోవడంతో జిల్లా వ్యాప్తంగా భూగర్భజలాలు అడుగంటాయి. దీంతో కర్నూలు నగరానికి దాహం తప్పదని అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే సుంకేసుల డ్యాం పూర్తి స్థాయి నీటి మట్టం అడుగంటిపోవడంతోపాటు, సమ్మర్ స్టోరేజీ ట్యాంకులో కూడ నీరు అంతంత మాత్రంగా ఉన్నట్లు అధికారులు అంచనా వేశారు. ఈ నేపథ్యంలో నగర పాలక సంస్థ పరిధిలోని 52 వార్డులలో ఏప్రిల్ 1 నుంచి రోజు విడిచి రోజు నీటి సరఫరా చేసేలా అధికారులు ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేసి పత్రికల్లో ప్రకటనలు కూడ ఇచ్చారు. అధికారులు ముందస్తు జాగ్రత్తలు పాటించకపోవడంతోనే నగర వాసులకు నీటి కొరత రాబోతోందనే వాదన వినిపిస్తోంది. ఇప్పటి వరకు కర్నూలు అసెంబ్లీ పరిధిలోని అన్ని వార్డులకు అంతరాయం లేకుండా నీరు సరఫరా చేస్తున్నారు. ప్రస్తుతం భూగర్భజలాలు అడుగంటి పోవడంతో ఈ వార్డులతో పాటు నగర శివారు కాలనీ పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.

సుంకేసులే నగర వాసులకు దిక్కు..


నగరానికి ప్రధాన నీటి దిక్కు సుంకేసుల జలాశయం. ప్రస్తుతం ఇందులో నీటి మట్టం పూర్తిగా పడిపోయింది. నగరానికి సంవత్సరంలో 1.7 టీఎంసీల నీరు అవసరం. సమ్మర్ స్టోరేజీ ట్యాంకు సామర్థ్యం 0.15 టీఎంసీ మాత్రమే. ప్రస్తుతం సుంకేసులలో నీరు లేకపోవడంతో గాజులదిన్నె నుంచి కేసీసీ ద్వారా నీటిని తీసుకొసున్నారు. ఈ నీటిని మునగాలపాడు సమ్మర్ స్టోరేజీ ట్యాంకులో నిల్వ చేసి అక్కడ నుంచి నగరానికి అందిస్తున్నారు. గాజులదిన్నె నుంచి నగరానికి తాగునీటి అవసరాల కోసం ఒక్క టీఎంసీ నీటిని తీసుకున్నట్లు అధికారులు చెబుతున్నారు. గాజులదిన్నె నుంచి సమ్మర్ స్టోరేజీ ట్యాంకుకు వచ్చే లోగానే మధ్యలోనే సగం నీరు వృథా అయ్యే పరిస్థితి నెలకొంది. దీనివల్లే నగరంలో రెండు రోజులకు ఒకసారి నీరు సరఫరా చేయాలని అధికారులు నిర్ణయించుకున్నారు.

పని చేయని చేతి పంపులు..

నగరంలో సుమారు 800 పైగా చేతిపంపులు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. ఇందులో 80 శాతం పైగా బోర్లు పని చేయడం లేదు. మరమ్మతులు చేసి వాటిని వినియోగంలోకి తీసుకురావాల్సి ఉండగా..వాటిని ఎవ్వరూ పట్టించుకోవడం లేదు. అధికారులు, ప్రజాప్రతినిదులకు సమస్యను పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. చేతి పంపులైన అందుబాటులో ఉంటే కొంతమేర నీటి సమస్య తప్పుతుందని స్థానికులు భావిస్తున్నారు.

శివారుల కాలనీల పరిస్థితి దుర్భరం

కల్లూరు, కోడుమూరు శివారు కాలనీలకు ఇప్పటికే రెండు, మూడు రోజులకు ఒక్కసారి నీరు సరఫరా చేస్తున్నారు. ఇదే ప్రాంతంలోని పలు కాలనీలకు నగర పాలక సంస్థ ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేస్తున్నది. అవి కూడ సరిపోకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ట్యాంకర్లు టయానికి రాకోవడంతో జనాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నగర పాలక సంస్థలో విలీనమైన పెద్దపాటు, పందిపాడు, లక్ష్మీపురం గ్రామాలలో కూడా తాగునీరు సక్రమంగా సరఫరా కావడం లేదు. నగరంలో 7 లక్షలకు పైగా జనాభా ఉంది. ఎండలు తీవ్రం కావడంతో తాగునీటి సమస్య కూడా పెరిగింది. జలాశయాల్లో నీటి మట్టం అడుగంటడంతో నీటి సరఫరాపై నగర పాలక సంస్థ అధికారులు ఆంక్షలు విధిస్తున్నారు. నగరానికి ప్రతి రోజు 120 ఎంఎల్‌డీల నీరు అవసరం కాగా...ప్రస్తుతం 95 ఎంఎల్‌డీ వరకు అందిస్తున్నారు. ఇప్పటికే నగరంలోని 33 వార్డులకు ప్రతి రోజు తాగునీరు వదులుతుండగా ఏప్రిల్ నుంచి రోజు విడిచి రోజు అందించాలని అనుకుంటున్నారు.



సమ్మర్ స్టోరేజీ ట్యాంకు

వ్యక్తి ఆత్మహత్య

తుగ్గలి, మార్చి 31: జీవితంపై విరక్తి చెందిన సురేష్ (24) అనే వ్యక్తి ఆత్మ హత్య చేసుకున్నాడు. ఆదివారం మండల పరిధిలోని పగిడిరాయిలో ఇంట్లో భార్య పుట్టింట్లో ఉరి వేసుకున్నాడు. ఆదోనికి చెందిన ఈరన్న కుమారుడు సురేష్‌కు ఏడు నెలల క్రితం పగిడిరాయికి చెందిన అంజలితో వివాహం జరి గింది. కుటుంబ తగాదాలతో జీవితంపై విరక్తి చెందిన సురేష్ భార్య ఊరిలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు జొన్నగిరి ఎస్ఐ రామాంజనేయులు కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమ్మితం పత్తికొండ వైద్యశాలకు తరలించారు.

క్రీస్తు మార్గాన్ని అనుసరించండి

- మత పెద్దల ఉద్బోధన
- ఘనంగా ఈస్టర్



దైవ సందేశం ఇస్తున్న పాస్టర్ రెవరెండ్ అనిల్‌కుమార్

కర్నూలు (కల్చరల్), మార్చి 31: క్రీస్తు చూపిన మార్గాన్ని అందరూ అనుసరించాలని క్రైస్తవ మత పెద్దలు ఉద్బోధించారు. ఆదివారం ఉమ్మడి జిల్లాలోని క్రైస్తవులు ఈస్టర్‌ను ఘనంగా నిర్వహించుకున్నారు. క్రీస్తు ప్రభువు సమాధి నుంచి పునరుత్థానమైన ఈస్టర్ సందర్భంగా వివిధ చర్చిలను ప్రత్యేకంగా అలంకరించారు. క్రైస్తవులు చర్చిలకు వెళ్లి ప్రత్యేక ఈస్టర్ ప్రార్థనలు నిర్వహించారు. ఈస్టర్ వేడుకను సంతోషంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లోని చర్చిలలో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలకు హాజరయ్యారు. చర్చిల మతపెద్దలు ఈస్టర్ ప్రార్థనలు చేసి, భక్తులకు దైవ సందేశాన్ని అందజేశారు. సమాజంలో శాంతియుతంగా జీవించేందుకు క్రీస్తు అనేక బోధనలు చేశారని, వాటిని అనుసరిస్తూ కరుణ, దయ కలిగి ఉండాలని అన్నారు. అన్ని వర్గాల వారు సుఖశాంతులతో జీవించాలంటే క్రీస్తు మార్గాన్ని అనుసరించాలని మత పెద్దలు ఉద్బోధించారు. పరస్పర ప్రేమ, సహకార గుణాలతో సమాజం ఆదర్శవంతంగా నిలుస్తుందని చెప్పారు. నగరంలోని పిల్లల పార్కు సమీపంలోని సీఎస్ఐ చర్చి, సి.క్యాంపులోని ప్రార్థన మందిరం చర్చి, కోల్స్ సెంటీనియల్ తెలుగు బాప్టిస్టు చర్చి, శ్రీనివాసనగర్‌లోని స్టాంటన్ చర్చి, ఐదురోడ్ల కూడలిలోని రాక్‌వుడ్ చర్చి, రెవెన్యూ కాలనీలోని హోసన్న మందిరంలో ప్రార్థనలకు పెద్ద సంఖ్యలో క్రైస్తవులు హాజరయ్యారు.



ప్రార్థనలకు హాజరైన క్రైస్తవులు

కోడ్ ఉల్లంఘనపై కొరడా

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.కె. శ్రీనివాసులు

నంద్యాల (కల్చరల్), మార్చి 31: ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై చర్యలు తీసుకుంటున్నట్టు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.కె. శ్రీనివాసులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. షెడ్యూలు ప్రకటించిన నాటి నుంచి ఇప్పటి వరకు జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి భాగంగా రూ.1.74 కోట్ల నగదు, రూ.59 లక్షల విలువైన మద్యం, రూ.16లక్షల విలువైన వస్తువులు మొత్తం కలిపి రూ.2.49 కోట్లను స్వాధీనం చేసుకొని సీజ్ చేశామని చెప్పారు. సభలు, సమావేశాలు, ఊరేగింపులు ఎలాంటి కార్యక్రమాలకైనా ముందస్తు అనుమతులు తీసుకోవాల్సి ఉందన్నారు. సువిధ యాప్ ద్వారా అనుమతులు మంజూరు చేస్తామని, సీ విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదులు స్వీకరించి వంద నిమిషాల్లో పరిష్కరిస్తామన్నారు. ఎఫ్ఎస్‌టీ., ఎస్ఎస్‌టీ, పోలీసు ఎన్ఫోర్స్మెంట్ టీమ్స్ ద్వారా సీజర్ మేనేజ్మెంట్ ప్రక్రియ పటిష్టంగా చేపడుతున్నట్లు కలెక్టర్ వివరించారు. పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే 33 నిత్యావసర సేవలు అందించే శాఖలకు పోస్టల్ బ్యాలెట్ విధానం వర్తిస్తుందని తెలిపారు.

పింఛన్ సొమ్ము కాంట్రాక్టర్లకు



మాజీ ఎమ్మెల్యే బీసీ

బనగానపల్లె, మార్చి 31: ఖజానాలోని పింఛన్ డబ్బులు కాంట్రాక్టర్లకు ఊడ్చి పెట్టడం వల్లే లేకపోవడం వల్లే లబ్ధిదారులకు పంపిణీ నిలిచిపోయిందని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి అన్నారు. ఆదివారం టీడీపీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. పింఛన్ల సొమ్మును సీఎం జగన్ వైసీపీ కాంట్రాక్టర్లకు ఊడ్చి పెట్టారని అన్నారు. దీంతో వృద్ధులు, వితంతులు, వికలాంగులకు పింఛన్లు పంపిణీ చేయడం లేదని అన్నారు. ఖజానాలో డబ్బు లేకుండా చేసి పింఛన్ల పంపిణీకి ఎన్నికల కమిషన్ అడ్డుపడిందని చెప్పడం సరికాదన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, గ్రామ సచివాలయ సిబ్బంది ద్వారా యుద్ధ ప్రాతిపదికన పింఛన్లు 1వ తేదీన పంపిణీ చేయాలని బీసీ డిమాండ్ చేశారు. టీడీపీ అధికారంలోకి రాగానే ఇంటి వద్దకే రూ.4 వేల పింఛన్లు పంపిణీ చేస్తామన్నారు. ప్రజల పన్నుల ద్వారా వచ్చే డబ్బును వలంటీర్లకు గౌరవ వేతనం ఇస్తూ వారిని వైసీపీ కార్యకర్తల్లాగా పని చేయించుకోవడం ఎంతవరకు సమంజసమని అన్నారు. వలంటీర్లను వైసీపీ కార్యకలాపాలకు వాడుకుంటున్నారని ఆరోపించారు. వలంటీర్ల సస్పెన్షన్‌కు జగన్ ప్రథమ కారకుడని ఆరోపించారు.

పెండింగ్ రెమ్యునరేషన్ చెల్లించాలి

- లేదంటే మూల్యాంకనం విధులు బహిష్కరిస్తాం
- ఉపాధ్యాయుల హెచ్చరిక
- నేటి నుంచి పది స్పాట్ ప్రారంభం

కర్నూలు(ఎడ్యుకేషన్), మార్చి 31: పదో తరగతి స్పాట్ వాల్యుయేషన్ శిబిరానికి ఉపాధ్యాయుల నుంచి నిరసన సెగ తగల నుంది. గత ఏడాది మే, సెప్టెంబరు నెలలో జరిగిన పది పరీక్షల స్పాట్ వాల్యుయేషన్ రెమ్యునరేషన్ ప్రభుత్వం ఇప్పటికీ చెల్లించలేదు. గతంలో డీఈవోగా పని చేసిన రంగారెడ్డి పరీక్షల నిర్వహణ నిధులను స్వాహా చేశారనే ఆరోపణలున్నాయి. ఈ ఆరోపణలపై ఒక జూనియర్ అసిస్టెంట్‌కు మెమో ఇచ్చి జిల్లా విద్యాశాఖ అధికారులు చేతులు దులుపుకున్నారని, జిల్లా విద్యాశాఖ అధికారి నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారని ఉపాధ్యాయ సంఘాలు ఆరోపిస్తున్నాయి. పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్‌ను బాధ్యుడ్ని చేసి గత 8 నెలల నుంచి జీతాలను నిలిపివేశారు. అప్పట్లో ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో పెండింగ్ స్పాట్ రెమ్యునరేషన్ చెల్లించాలని ఆందోళనలు నిర్వహించాయి. ప్రస్తుత కలెక్టర్ డా.జి. సృజనకు కూడా ఉపాధ్యాయులు ఫిర్యాదు చేశారు. ఆ తర్వాత జిల్లా విద్యాశాఖ 25 శాతం రెమ్యునరేషన్ ఉపాధ్యాయుల ఖాతాల్లో జమ చేసి చేతులు దులుపుకుంది. ఏడాది పూర్తవుతున్నా మిగతాది ఇవ్వలేదు. పెండింగ్ రెమ్యునరేషన్ ఇవ్వకపోతే సోమవారం నుంచి జరగబోయే పది స్పాట్ వాల్యుయేషన్ విధులను బహిష్కరిస్తామని అన్ని ఉపాధ్యాయ సంఘాలు హెచ్చరించాయి.

నేటి నుంచి పది పరీక్షల మూల్యాంకనం ప్రారంభం

పదో తరగతి పరీక్ష జవాబు పత్రాల మూల్యాంకనం ఏప్రిల్ 1 నుంచి 8వ తేదీ వరకు కర్నూలు ఏ. క్యాంపు మాంటిస్సోరి పాఠశాలలో ఏర్పాటు చేశారు. ఈ మూల్యాంకన శిబిరానికి ఏడుగురు అసిస్టెంట్ క్యాంప్ ఆఫీసర్లు, డిప్యూటీ క్యాంప్ ఆఫీసర్ ఒకరు, చీఫ్ ఎగ్జామినర్స్ 150 మంది, అసిస్టెంట్ ఎగ్జామినర్స్ 600 మందిని నియమించారు. ఉపాధ్యాయులకు డ్యూటీ ఆర్డర్స్ కూడా పంపించారు. ఆర్డర్లు తీసుకున్నవారందరూ ఒకటో తేదీన విధుల్లో చేరాలని జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూయేల్ సూచించారు. గత రెమ్యునరేషన్ పెండింగ్ నేపథ్యంలో స్పాట్ వాల్యుయేషన్ ఎలా జరుగనున్నదనే సందిగ్ధత నెలకొంది.

వైఎస్సార్ బోర్డు తొలగింపు



నిర్మాణంలో ఉన్న మెడికల్ కాలేజీ రేకులకు ఏర్పాటు చేసిన వైఎస్సార్ బోర్డును తొలగించడానికి వచ్చిన ఎన్నికల సిబ్బంది

ఆదోని రూరల్ మార్చి 31 : ఆదోని మండలం ఆరేకల్లు సమీపంలో నిర్మాణ దశలో ఉన్న మెడికల్ కాలేజీ ప్రహరీకి ఏర్పాటు చేసిన రేకులకు డాక్టర్ వైఎస్సార్ మెడికల్ కాలేజీ అనే బోర్డును గత శుక్రవారం జగన్ పర్యటనలో భాగంగా ఏర్పాటు చేశారు. దీంతో కాలేజీ భవనాలు నిర్మించకపోయినా... బోర్డు పేట్టేశారు అనే కథనాన్ని ఆంధ్రజ్యోతి ఆదివారం ప్రచురించిన విషయం పాఠకులకు విదితమే. దీనికి స్పందించిన ఎంపీడీఓ శేఖర్ ఎలెక్షన్ సిబ్బందితో కలిసి హుటాహుటీన అక్కడికి చేరుకొని బోర్డును తొలగించారు. ఇలాంటివి పునరావృత్తం కాకుండా చూస్తామని, ఎన్నికల కోడ్‌ను పటిష్టంగా అమలు చేస్తామని అన్నారు.

మహానందిలో ఏపీ హైకోర్టు జడ్జిలు పూజలు



ఏపీ హైకోర్టు జడ్జి సురేష్‌రెడ్డికి మెమెంటో అందజేస్తున్న ఏఈఓ మధు

మహానంది, మార్చి 31 : మహానంది క్షేత్రంలో ఆదివారం ఏపీ హైకోర్టు జడ్జిలు జస్టిస్ ఏవి రవీంద్రబాబు, సురేష్‌రెడ్డి వేర్వేరుగా ప్రత్యేక పూజలు జరిపారు. వీరికి ఆలయం ముఖ ద్వారం వద్ద ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్‌రెడ్డి, ఏఈఓ ఎర్రమల్ల మధు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ప్రధాన ఆలయాల్లో జడ్జిలు మహానందీశ్వరునికి, కామేశ్వరీదేవి అమ్మవార్లకు ప్రత్యేక అభిషేకార్చనలు నిర్వహించారు. పూజల అనంతరం ఆలయం ప్రాంగణంలోని అలంకార మండపంలో వేదపండితులు వీరిని శాలువాతో సన్మానించి ఆశీర్వదించారు. ఆలయ అధికారులు మెమెంటోలను అందజేశారు. వీరి వెంట నంద్యాల జిల్లా మూడో అదనపు జిల్లా జడ్జి వాసు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఆదినారాయణ పాల్గొనగా మహానంది ఎస్ఐ నాగేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి పర్యవేక్షించారు.

44 మందికి షోకాజ్ నోటీసులు

కర్నూలు(కలెక్టరేట్), మార్చి 31: పీవో, ఏపీవో శిక్షణా తరగతులకు పత్తికొండ నియోజకవర్గంలో 16 మంది, ఎమ్మిగనూరు నియోజకవర్గంలో 12మంది, ఆలూరు నియోజకవర్గంలో తొమ్మిది మంది, మంత్రాలయం నియో జకవర్గంలో ఏడుగురు గైర్హాజరు కావడంతో వారికి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.జి. సృజన ఆదివారం షోకాజ్ నోటీసులు జారీ చేశారు. మూడు రోజుల్లో వివరణ ఇవ్వకపోతే చర్యలు తీసుకుంటామన్నారు.

ఘనంగా ముగిసిన సుయతీంద్రతీర్థుల

11వ ఆరాధనోత్సవాలు

మూలరాములకు కనకాభిషేకం చేసిన పీఠాధిపతి



మూలరాములను భక్తులకు చూపిస్తున్న పీఠాధిపతి

మంత్రాలయం, మార్చి 31: మంత్రాలయం రాఘవేంద్రస్వామి మఠం పూర్వ పీఠాధిపతి, మంత్రాలయం నవనిర్మాణ శిల్పి సుయతీంద్రతీర్థుల 11వ ఆరాధన మహోత్సవాలు ఆదివారం ఘనంగా ముగిసాయి. మఠం పీఠాధిపతి సుబుధేంద్రతీర్థుల ఆధ్వర్యంలో సుయతీంద్రతీర్థుల మూల బృందావనానికి విశేష పంచామృతాభిషేకం నిర్వహించారు. బంగారు, వెండి, పట్టువస్త్రాలు, గులాబి పుష్పాలతో అలంకరించి మహా మంగళహారతులు ఇచ్చారు. యజ్ఞశాలలో సుయతీంద్రతీర్థుల ప్రవచనాలు వినిపించారు. పూర్ణబోధ పూజామందిరంలో మూలరాములకు కనకాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పండితకేసరి రాజా ఎస్ గిరిరాజాచార్, ఎస్ఎన్ వెంకటేశాచార్, గయా రమాచార్, సుజీంద్రాచార్, గౌతమాచార్, ఎస్కే శ్రీనివాసరావు, శ్రీపతాచార్, ఐపీ నరసింహమూర్తి పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ ముగ్గురు మృతి

ఆలూరు, మార్చి 31 : ఆలూరు మండలం హత్తిబెళగల్ సమీపంలో శనివారం ఆటో టైర్ పేలి బోల్తాపడిన సంఘటనలో 30 మంది గాయాలయ్యాయి. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించగా ఆదివారం తెల్లవారుజామున హులేబీడు గ్రామానికి చెందిన దస్తగిరమ్మ (55) వేకున్ బీ (30) చికిత్స పొందుతూ మృతి చెందారు. అలాగే మస్తానమ్మ, (65) చికిత్స పొందుతూ మృతి చెందారు. వీరంతా వ్యవసాయ కూలీలు. ప్రమాదంలో ముగ్గురు ఒకే గ్రామానికి చెందిన వారు కావడంతో గ్రామంలో విషాదం నెలకొంది. మృతి చెందిన కుటుంబాల్ని ప్రభుత్వం ఆదుకోవాలని జనసేన, సీసీఎం, సీపీఐ నాయకులు వెంకప్ప, నారాయణస్వామి, భూపేష్, రామాంజినేయులు డిమాండ్ చేశారు.

తిరుణాలలో సందడే సందడి







కోడుమూరు (రూరల్), మార్చి 31: మండలంలోని గోరంట్ల లక్ష్మీమాధవస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని వివిధ దుకాణాలు వెలిశాయి. హంద్రీనదిలో పలువురు భక్తులు టెంట్లు ఏర్పాటు చేసుకుని విడిది చేశారు. తిరుణాల సందర్భంగా స్వీటు దుకాణాలు ఏర్పా టు చేశారు. మాంస ప్రియులకు చికెన్, మటన్, కడ్డీలు నోరూరిస్తున్నాయి. దుకాణాల్లో ఆట బొమ్మలను చిన్నారుల కోసం పెద్దలు కొంటున్నారు. పలువురు హంద్రీలో స్నానాలు చేస్తున్నారు. బ్రేక్ డ్యాన్స్, రాట్నాలు, ఉయ్యాలలు, ఎగిరే నెట్, జారుడుబల్ల వంటివి ఆహ్లాదా న్ని పంచుతున్నాయి. మహిళలు గాజులు, అలంకార వస్తువులు, వంట సామాగ్రి కొంటున్నారు. భక్తులు, సంద ర్శకుల రాకపోకలతో గోరంట్ల వీధులు నిండిపోయాయి.

కాడిని దించుకుంటున్న రైతన్నలు

మండలంలోని గోరంట్ల లక్ష్మీమాధవస్వామి తిరుణాలను రైతుల జాతర అని పిలుస్తారు. బ్రహ్మోత్సవాల సమయానికి ఏటా వ్యవసాయ పనులు దాదాపు పూర్తి అవుతాయి. దీంతో పరిసర మండలాల గ్రామాల నుంచి రైతులు ఎద్దుల బండ్లను కట్టి కుటుంబంతో కలిసి విచ్చేస్తారు. హంద్రీనది అవతలి గట్టున తోటలో విడిది చేస్తారు. రెండు మూడు రోజుల పాటు ఉండి వ్యవసాయ పనిముట్లు, వంటసామాగ్రి వంటివి కొనుగోలు చేస్తారు. అలాగే ఎద్దుల క్రయ, విక్రయాలు జరుపుతారు. అయితే ఈ ఏడాది వర్షాలు లేకపోవడంతో తీవ్ర కరువు పరిస్థితులు ఏర్పడ్డాయి. దీంతో పంట దిగుబడులు దారుణంగా పడిపోయాయి. పంటకు పెట్టిన పెట్టుబడులు అటుంచి, పశువులకు గ్రాసం కరువైంది. కరువు కుదుపుతో చాలామంది రైతులు పశుగ్రాసం కొనలేక ఎద్దులను విక్రయించేందుకు సిద్ధమయ్యారు. గోరంట్ల తిరుణాలలో ఎద్దులను విక్రయించేందుకు వచ్చిన పలువురు రైతులు మాట్లాడుతూ ఇంతటి కరువును ఎన్నడూ చూడలేదని ఆవేదన చెందారు. తప్పనిసరి పరిస్థితులతో కాడిని భుజం దింపుకుంటున్నామని జీరబోయిన గొంతుతో తెలిపారు.

బాధతో అమ్ముకుంటున్నా

రెండేళ్లుగా పంటల్లేవు. ఈ ఏడాది తీవ్ర కరువు ఏర్పడింది. దీంతో పంట పెట్టుబడులు రాలేదు. కౌలు కూడా చెల్లించుకోలేని పరిస్థితి ఏర్పడింది. నాలుగైదు ఎకరాల్లో పత్తి, వేరుశనగ పంటలు వేసి నష్టపోయా. అప్పులు పెరగడంతో పశువులకు గ్రాసం కొనలేక అమ్ముకుంటున్నా. వ్యవసాయంలో తోడుగా ఉన్న ఎద్దులను అమ్మాలంటే బాధగా ఉంది.

-రాజారత్నం, బోదెపాడు, గోనెగండ్ల మండలం

టీడీపీలో చేరిన కార్పొరేటర్



చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరిన వైసీపీ నాయకుడు షేక్ మొయిన్ బాషా

కర్నూలు(కల్చరల్), మార్చి 31: కర్నూలు నగరంలోని 22వ వార్డు వైసీపీ కార్పొరేటర్ షేక్ ఆలియా, ఆమె భర్త షేక్ మొయిన్ బాషా ఎమ్మిగనూరు పర్యటనలో ఉన్న టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సమక్షంలో పార్టీలో చేరారు. కార్పొరేటర్‌గా వైసీపీలో ఉన్నప్పటికీ ఈ ప్రభుత్వంలో అభివృద్ధి ఏమీ జరగడం లేదని తెలుసుకున్న వీరు ప్రజాసేవ కోసం టీడీపీతోనే అభివృద్ధి సాధ్యమని గుర్తించి పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా మాజీ అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

జిలానీ సేవలు మరువలేనివి



మాట్లాడుతున్న అధికారులు

కర్నూలు(న్యూసిటీ), మార్చి 31: పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజనీరు జీఎస్ జిలానీపాషా సేవలు మరువలేనివని విశ్రాంత ఇంజనీర్ ఇన్ చీఫ్ రవీంద్ర అన్నారు. పంచాయతీరాజ్ ఎస్ఈ కార్యాలయంలో అసిస్టెంట్ ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తూ ఆదివారం పదవీ విరమణ పొందారు. జిల్లా పరిషత్ సమావేశభవనంలో ఏర్పాటు చేసిన అభినందన సభకు చీఫ్ ఇంజనీర్లు అమర్ నాథరెడ్డి, క్రిష్టారెడ్డి, ఎస్ఈలు కేదారేశ్వర రావు, కే.సుబ్రహ్మణ్యం, ఏపీ పంచాయ తీరాజ్ ఇంజనీర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మురళీక్రిష్ణనాయుడు, డిప్లమా ఇంజనీర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కే.రవీంద్ర హాజరై జిలాని పాషను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఈఈలు వెంకటప్రసాద్, రామక్రిష్టారెడ్డి, ఎస్‌సీఈ మద్దన్న, రామ్మోహన్, డీఈలు, ఏఈ, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఘనంగా ఈస్టర్ వేడుక



ప్యాలకుర్తిలో క్రీస్తు సందేశాన్ని వినిపిస్తున్న పాస్టర్ రవికుమార్

కోడుమూరు(రూరల్), మార్చి 31: మండలంలోని అన్ని గ్రామాలలో ఈస్టర్ వేడుకలను క్రైస్తవులు ఘనంగా నిర్వహించారు. చర్చిలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఏసుక్రీస్తు మానవాళి పాపములను సిలువలో మోసి విముక్తి చేశాడని, తిరిగి పునరుత్థానం చెందాడని ఆయా గ్రామాల పాస్టర్లు రవికుమార్, రాజ్‌కుమార్, తిమోజీపాల్, మహిమరాజు, తిమోతీ తెలిపారు. ప్యాలకుర్తి, వర్కూరు, గోరంట్ల, లద్దగిరి, అమడగుంట్ల, పులకుర్తి, అనుగొండ తదితర గ్రామాలలో ఈస్టర్ వేడుకలను చేపట్టారు.

వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపుదాం



మాట్లాడుతున్న గోకారి

కర్నూలు(ఎడ్యుకేషన్), మార్చి 31: హామీలు నెరవేర్చలేని వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపుదామని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు ఎస్.గోకారి పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక సలాంఖాన్ ఎస్టీయూ భవన్‌లో ప్రధాన కార్యదర్శి జనార్దన్ అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్.గోకారి మాట్లాడుతూ గత ఎన్నికల్లో వైఎస్ జగన్ తాము అధికారంలోకి వచ్చిన వారంలోపే సీపీఎస్‌ను రద్దు చేస్తామని, ఆర్థిక బకాయిలు పెండింగ్‌లో ఉంచమని హామీలు ఇచ్చి ఇప్పటికీ ఐదు సంవత్సరాలు ముగుస్తున్నప్పటికీ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయలేని, పెండింగ్‌లో ఉన్న రూ.21వేల కోట్ల రూపాయల ఆర్థిక బకాయిలు ఇప్పటికీ చెల్లించలేని ప్రభుత్వానికి ఓటుతో ఇంటిని సాగనంపాలన్నారు. జీవో.117ను రద్దు చేయాలని, మధ్యంతర భృతి 30 శాతం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గోవిందు, గోవిందనాయక్, వెంకట్రాముడు, భూషణ్‌గౌడు పాల్గొన్నారు.

శ్రీశైలం పాదయాత్రికులకు అన్నదానం

గూడూరు, మార్చి 31: గూడూరు పట్టణంలోని చింతలముని రంగస్వామి ఆలయం ఆవరణలో శ్రీశైలం పాదయాత్రికులకు మాజీ జడ్పీటీసీ ఎల్ వెంకటేశ్వర్లు ఆదివారం అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఎల్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని గత 25 ఏళ్ళుగా శ్రీశైలానికి పాద యాత్రగా వెళ్తున్న మహారాష్ట్ర, కర్ణాటక భక్తులకు అన్నదానం నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో నీలకంఠేశ్వర స్వామి భక్త బృందం, శివ స్వాములు పాల్గొన్నారు.



అన్నదానం చేస్తున్న ఎల్. వెంకటేశ్వర్లు

తాగు నీటి సమస్య లేకుండా చేస్తా

మూడో విడత సైకిల్ భరోసా యాత్రలో టీజీ భరత్

కర్నూలు(అర్బన్), మార్చి 31: కర్నూలు నగర ప్రజలకు తాగునీటి కష్టాలు లేకుండా చేస్తానని కర్నూలు టీడీపీ అభ్యర్థి టీజీ భరత్ అన్నారు. ఆదివారం నగరంలో టీజీ భరత్ మూడో విడత సైకిల్ భరోసా యాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో తాగునీటి ఎద్దడి వస్తుందని తెలిసినా.. ఈ పాలకులకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం చేతకాలేదని మండిపడ్డారు. ప్రజలకు తాగునీటి కష్టాలు రాకుండా ఉండేందుకు ముందస్తు ప్రణాళికతో తన తండ్రి టీజీ వెంకటేశ్ సమ్మర్ స్టోరేజీ ట్యాంకు నిర్మించారని గుర్తు చేశారు. ఆ తర్వాత 2014 ఎన్నికలకు ముందు చెక్‌డ్యామ్ నిర్మించేందుకు టీజీ వెంకటేశ్ జీవో తీసుకువచ్చారని, అయితే ఆయన ఓడిపోయిన తర్వాత ఆ జీవోను పక్కన పడేశారన్నారు. నగరంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నీటిని ఎలా నిల్వ చేసుకోవాలో ఈ నాయకులకు కనీస అవగాహన లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సైకిల్ యాత్రలో భాగంగా ప్రజలను కలుస్తూ, వారి సమస్యలను అడిగి తెలుసుకుంటున్నామన్నారు. ప్రతి ఒక్కరు వైసీపీ ప్రభుత్వం ఎప్పుడు వెళ్లిపోతుందోనని ఆశగా ఎదురు చూస్తున్నారన్నారు. మరో రెండు నెలలో తమ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టబోతుందని ధీమా వ్యక్తం చేశారు. కర్నూలుకు ఏమీ చేయని ఈ వైసీపీ నేతలు మరోసారి మోసం చేసేందుకు ప్రజలకు మాయమాటలు చెబుతున్నారని మండిపడ్డారు. ప్రధాన కూడళ్ల వద్ద మహిళలు టీజీ భరత్‌కు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సైకిల్ యాత్ర



దూదేకుల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న టీజీ భరత్



సైకిల్ భరోసా యాత్ర నిర్వహిస్తున్న టీజీ భరత్

సాయిబాబా టాకీసు వద్ద ప్రారంభమై.. జిల్లా కోర్టు, కొత్తపేట, రైతుబజారు సెంటరు, శ్రీలక్ష్మి హై స్కూల్, అంబినిబు పిండిగిర్ని, ఎన్‌ఆర్‌పేట, నాయుడు అపార్టుమెంట్స్, మదర్‌థెరిసా సర్కిల్, ప్రకాష్ నగర్, రోజావీధి, రాధాకృష్ణ హాస్పిటల్, ధర్మపేట, అరుంధతి నగర్, ఆర్ఎస్ రోడ్డు మీదుగా మౌర్యఇన్ కాంప్లెక్స్‌కు చేరుకుంది. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, అనుబంధ విభాగాల నాయకులు, వార్డు ఇన్‌చార్జిలు, బూత్ ఇన్‌చార్జిలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దూదేకులకు న్యాయం చేస్తాం : టీజీ భరత్

తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే దూదేకుల కులస్థులకు అన్ని విధాలా న్యాయం చేస్తామని కర్నూలు టీడీపీ అభ్యర్థి టీజీ భరత్ అన్నారు. ఆదివారం నగరంలోని మౌర్యఇన్‌లో దూదేకుల కుల సంఘం పెద్దలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీజీ భరత్ మాట్లాడుతూ టీడీపీ అన్ని కులాలు, మతాలకు న్యాయం చేస్తుందన్నారు. టీడీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత దూదేకుల కులస్థుల సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. కార్యక్రమంలో దూదేకుల కులస్థులు పాల్గొన్నారు.

టీడీపీ కూటమిని గెలిపించుకుందాం

పాణ్యం టీడీపీ అభ్యర్థి గౌరు చరిత

కల్లూరు, మార్చి 31: సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ కూటమిని గెలిపించుకుం దామని పాణ్యం టీడీపీ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే గౌరుచరిత ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివారం కల్లూరు అర్బన్ 19వ వార్డు రెవెన్యూ కాలనీలో ఆమె శంఖారావం, టీడీపీ సూపర్‌సిక్స్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ప్రజలకు మేనిఫేస్టో పత్రాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా గౌరు చరిత మాట్లాడుతూ వైఎస్ జగన్ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని, శాండ్, ల్యాండ్, వైన్, మైన్ దందాలతో వైసీపీ నాయకులు జేబులు నింపుకుంటున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జి పెరుగు పురుషోత్తంరెడ్డి, ప్రభాకర్‌యాదవ్, బ్రాహ్మణపల్లె నాగిరెడ్డి, పల్లె రఘునాథ్‌రెడ్డి, అరుణ్‌కుమార్‌రెడ్డి, మాండ్ర నరేంద్రనాథ్‌రెడ్డి, వంగాల జనార్దన్‌రెడ్డి, నాయకులు విజయ్‌యాదవ్, టీచర్ జగదీష్, నాగముని, శ్రీరాములు, అయ్యస్వామి పాల్గొన్నారు.

ఏసీబీ ప్లేస్కూల్ ప్రారంభం: కల్లూరు అర్బన్ 35వ వార్డు చింతలమునినగర్‌లో నూతన ఏసీబీ ప్లేస్కూల్‌ను పాణ్యం టీడీపీ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత, కర్నూలు టీడీపీ అభ్యర్థి టీజీ భరత్, నంద్యాల పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి డాక్టర్. బైరెడ్డి శబరి ప్రారంభించారు. ఆదివారం పాఠశాల నిర్వాహ కులు కరెస్పాండెంట్ కరిష్మా ఆహ్వానం మేరకు గౌరు చరిత, టీజీ భరత్, బైరెడ్డి శబరి ముఖ్యఅతిథులుగా హాజరై రిబ్బన్



మాట్లాడుతున్న గౌరు చరిత

కట్ చేశారు. కార్యక్రమంలో మాజీ సింగిల్‌విండో అధ్యక్షుడు ఎన్‌వీ. రామకృష్ణ, ఎస్. ఫిరోజ్, మౌలాలి, ఖాజాబందే నవాజ్ పాల్గొన్నారు.

గౌరు చరిత సమక్షంలో టీడీపీలో చేరిక: పాణ్యం నియోజకవర్గంలో వైసీపీకి షాక్ తగిలింది. కల్లూరు అర్బన్ 19, 35వ వార్డులో 200 మంది వైసీపీని వీడి టీడీపీలో చేరారు. ఆదివారం గణేష్‌నగర్‌కు చెందిన శివప్రసాద్, జయరాంతోపాటు 100 కుటుంబాలు పాణ్యం టీడీపీ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత సమక్షంలో టీడీపీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో నారాయణ, జయరాం, లక్ష్మీ మధు, శీను, ఆది, మద్ది, ధను, రాజశేఖర్, రఘు ఉన్నారు.

- 35వ వార్డు చింతలమునినగర్‌కు చెందిన మణి, సుంకులమ్మ, అమ్మమ్మ, డీజే.రఫీ ఆధ్వర్యంలో వంద కుటుంబాలు పాణ్యం గౌరు చరిత సమక్షంలో టీడీపీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో కళావతమ్మ, చిరంజీవి, నరేంద్ర, పవన్, శేషయ్య, రమణ, పద్మా వతమ్మ, ఉస్మాన్, అసీఫ్, పర్వీన్ ఉన్నారు. కార్యక్రమంలో ఎన్వీ.రామకృష్ణ, టైలర్ నాగ రాజు, రవిప్రకాష్‌రెడ్డి, ఖాజాబందేనవాజ్ పాల్గొన్నారు.
- **బైరెడ్డి శబరి సమక్షంలో టీడీపీలో చేరిక:** నంద్యాల పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి డాక్టర్ బైరెడ్డి శబరి సమక్షంలో యువకులు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. ఆదివారం తన కార్యాలయంలో కల్లూరు అర్బన్‌లోని గణేష్‌నగర్, శరీన్‌నగర్, వీకర్‌సెక్షన్‌కాలనీ, చెన్నమ్మసర్కిల్, కృష్ణానగర్‌లతోపాటు ఓర్వకల్లు మండలం బైరాపురం గ్రామానికి చెందిన యువతకు బైరెడ్డి శబరి టీడీపీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ఈశ్వర్, లక్కీ, రామకృష్ణారెడ్డి, పరమేష్, వెంకటాద్రి, తిరుమల్ ఉన్నారు.



గౌరు చరిత సమక్షంలో టీడీపీలో చేరిన వైసీపీ నాయకులు

చంద్రబాబుతోనే స్వర్ణయుగం

టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్



కొమరోలులో కరపత్రాలు పంపిణీ చేస్తున్న మల్లెల రాజశేఖర్

ఓర్వకల్లు, మార్చి 31: చంద్రబాబుతోనే రాష్ట్రం స్వర్ణయుగమని టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్ అన్నారు. ఆదివారం మండలంలోని హుశేనాపురం గ్రామంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శ్రీకాళహస్తిలో నిర్వహించిన ప్రజాగళం సభలో చంద్రబాబు తనను తాను డ్రైవర్‌గా అభివర్ణించారన్నారు. జగన్ రెడ్డి రివర్స్ పాలనతో ప్రజల జీవితాలు రివర్స్ య్యాయని అన్నారు. కార్యక్రమంలో నాయకులు మహబూబ్ బాషా, కేవీ మధు, సుధాకర్, రామగోవిందు, నాగరాజు, బజారు, జయక్రిష్ణ, వేణు పాల్గొన్నారు.

- **టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి:** తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్ అన్నారు. ఆదివారం మండలంలోని కొమరోలు గ్రామంలో బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా శంఖారావం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి టీడీపీ మేనిఫెస్టో కరపత్రాలు పంపిణీ చేస్తూ సూపర్ సిక్స్ పథకాలపై అవ గాహన కల్పించారు. వైఎస్ జగన్‌రెడ్డి ఒక్క చాన్స్ అంటూ ప్రజలను నమ్మించి నట్టేట ముంచారన్నారు. కార్యక్రమంలో నాయకులు భాస్కర్ రెడ్డి, నాగమల్లేష్, సంజీవ, సుబ్బరాయుడు, మధు, వేణు, పుల్లారెడ్డి పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వనాశనం

ఓర్వకల్లు, మార్చి 31: వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వనాశనమైందని టీడీపీ మండల కన్వీనర్ గోవిందరెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన ఓర్వకల్లులో బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీలో భాగంగా శంఖారావం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి మేనిఫెస్టో కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం సూపర్ సిక్స్ పథకాలపై ఓటర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మీకాంతరెడ్డి, అల్లాబాబు, అబ్దుల్లా, శ్రీరాములు, ఆదాం బాషా, వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి రాంపుల్లయ్య యాదవ్

కర్నూలు(అర్బన్), మార్చి 31: తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు లక్కిటు బ్రదర్ రాంపుల్లయ్య యాదవ్ కాంగ్రెస్‌లో చేరారు. ఆదివారం ఉదయం హైదరాబాదులోని లోటస్ పాండ్‌లో పీసీసీ అధ్యక్షురాలు షర్మిల పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కర్నూలు టీడీపీ ఎంపీ టికెట్ ఆశించిన తనకు సీటు రాకపోవడంతో మనస్తాపానికి గురైన ఆయన కాంగ్రెస్ గూటికి చేరారు.



షర్మిల సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన రాంపుల్లయ్య యాదవ్

చలువ పందిర్లు ఏర్పాటు చేయాలి



గడియారం ఆసుపత్రి వద్ద చలువ పందిర్లు లేక ఎండలో నిలబడిన కార్మికులు

కర్నూలు(న్యూసిటీ), మార్చి 31: నగరంలో కార్మికుల అడ్డాలలో చలువ పందిర్లు, చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని భవన, ఇతర నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఖాజాపాషా డిమాండ్ చేశారు. ఆదివారం సుర్జీత్ భవన్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు అడ్డాలలో ప్రతి సంవత్సరం చలివేంద్రాలు, చలువ పం దిర్లు ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. ప్రస్తుతం ఏర్పాటు చేయకపోవడంతో కార్మికులు ఎండ వేడిమికి తట్టుకోలేకి అల్లాపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అవసరమైతే మజ్జిగ కూడా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కార్మికులకు ఒక్క సంక్షేమ పథకం అమలు కాలేదన్నారు. కార్మిక సంక్షేమ నిధి నుంచి ప్రభుత్వం రూ.875 కోట్లు కాజేసిందని విమర్శించారు. కార్యక్రమంలో సయ్యద్ బాబు, జావీద్, హర్షద్ బాషా పాల్గొన్నారు.

జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు రాష్ట్ర జట్టు



హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైన జట్టు

కర్నూలు(స్పోర్ట్స్), మార్చి 31: బీహార్ రాష్ట్రంలోని సారాబాయిలో ఏప్రిల్ 4వ తేదీ వరకు జరిగే 52వ జాతీయ స్థాయి పురుషుల హ్యాండ్‌బాల్ చాంపియన్‌షిప్‌లో పాల్గొనే రాష్ట్ర జట్టును ఆ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు ఆదివారం ప్రకటించారు.

పురుషుల జట్టు: భాస్కర్, సాధిక్, నదీమ్, సురేష్, వెంకటేశ్, అక్షయ్, మాబువలి, తేజ, ధర్మారావు, సుమంత్ రెడ్డి, చిన్నిబాబు, గణేష్, శివరామక్రిష్ణ, సతీష్, వీరాంజనేయులు ఉన్నారు.

'టీడీపీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలి'

కోడుమూరు, మార్చి 31: ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని పార్టీ సీనియర్ నాయకుడు డి.విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. ఎమ్మిగనూరులో జరిగిన టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ఆదివారం నిర్వహించిన సభను ముగించుకొని కోడుమూరు మీదుగా కర్నూలు వెళ్తుండగా ఆర్య వైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బాల కృష్ణయ్యను ఆయను మర్యాద పూర్వకంగా కలిశారు.

'గామాగో జీవితం ఆదర్శప్రాయం'

కర్నూలు(కల్చరల్), మార్చి 31: దివంగత స్వాతంత్ర్య సమరయోధుడు, నిస్వార్థ దేశభక్తుడు గామాగో జీవితం నేటి తరాలకు ఆదర్శప్రాయమని పలువురు వక్తలు కొనియాడారు. జిల్లాకు చెందిన ప్రసిద్ధ స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఎమ్మెల్యే గామాగో (భీమునిపాటి వెంకట సుబ్బారెడ్డి) 'విస్మృత కార్యకర్త' పేరుతో తాను రాసుకున్న ఆత్మకథ పుస్తకం పునర్ముద్రణ ఆవిష్కరణ సభను ఆదివారం నిర్వహించారు. అభ్యుదయ రచయితల సంఘం (అరసం) జిల్లా శాఖ ఆధ్వర్యంలో, నగరంలోని టీజీవీ కళా క్షేత్రంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి సీపీఐ నాయకుడు కే రామాంజినేయులు, టీజీవీ కళాక్షేత్రం అధ్యక్షుడు పత్తి ఓబులయ్య, గాడిచర్ల ఫౌండేషన్ అధ్యక్షుడు కేసీ కల్కూర, పుస్తక సంపాదకుడు డాక్టర్ ఎం. హరికిషన్, కథా రచయిత ఉమామహేశ్వర్, వివిధ రంగాలకు చెందిన రాయపాటి శ్రీనివాస్, గడ్డం అమర్‌నాథ్‌రెడ్డి, జంధ్యాల రఘుబాబు, కలం ప్రహ్లాద, జేఎస్‌ఆర్‌కే శర్మ, భార్గవ తదితరులు హాజరై పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం వారు ప్రసంగిస్తూ ఉమ్మడి రాష్ట్ర చరిత్రలో గామాగో ఆత్మకథకు ఒక ప్రత్యేక స్థానం ఉంటుందని అన్నారు. బనగానపల్లె సంస్థాన విలీన పోరాటంలో, కరివేన ఇనాం భూముల రద్దుకు చేసిన సత్యాగ్రహం తదితర అంశాలను తొలిసారిగా రికార్డు చేసిన పుస్తకం ఇది అన్నారు. ఈ సభలో జేఎస్‌ఆర్‌కే శర్మ, ఉమామహేశ్వర్ పుస్తక సమీక్ష చేశారు. పత్తి ఓబులయ్య, చంద్రశేఖర కల్కూర, పాణ్యం నాగార్జున, గడ్డం అమరనాథరెడ్డి, పుల్లా రామాంజినేయులు 1942 నాటి క్విట్ ఇండియా ఉద్యమంలో గామాగో పాత్రను గుర్తు



ముక్కమల్ల ధరిత్రీదేవిని సత్కరిస్తున్న సాహితీవేత్తలు

చేసుకున్నారు. శ్రీనివాసరావు, భార్గవ గామాగోతో తమకు ఉన్న అనుబంధాన్ని వివరిం చారు. ఈ సందర్భంగా గామాగో కుమార్తె, విశ్రాంత కేవీఆర్ మహిళా కళాశాల అధ్యాపకురాలు ముక్కమల్ల ధరిత్రీ దేవిని వివిధ సాహిత్య, సాంస్కృతిక సంస్థల పక్షాన ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కవయిత్రులు డాక్టర్ దండెబోయిన పార్వతీదేవి, డాక్టర్ కె. చంద్రమౌళిని, స్వయంప్రభ, కల్యాణదుర్గం స్వర్ణలత, ఎన్ నాగమణి, అరసం సభ్యులు రాణి లీలావతి, ప్రమోద్ చక్రవర్తి, సయ్యద్ జహీర్ అహ్మద్, రాజా రమేష్, రేవుల శ్రీనివాసులు పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన వైసీపీ ఎంపీటీసీ తిమ్మలమ్మ







విష్ణు సమక్షంలో టీడీపీలో చేరుతున్న వైసీపీ నాయకులు, విష్ణువర్ధన్‌రెడ్డిని సత్కరిస్తున్న అనుగొండ వైసీపీ నాయకులు, కార్యకర్తలు

కర్నూలు(రూరల్), మార్చి 31: సి.బెళగల్ మండలం యనగండ్ల గ్రామ వైసీపీకి చెందిన ఎంపీటీసీ సభ్యురాలు తిమ్మలమ్మ, మాజీ సర్పంచు తిమ్మప్ప, ఉపసర్పంచు గిడ్డయ్య స్కూల్ కమిటీ చైర్మన్ కిషోర్ వైసీపీని వీడి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఆదివారం కర్నూలులో టీడీపీ సీనియర్ నాయకుడు ఎదురూరు విష్ణువర్ధన్‌రెడ్డి, టీడీపీ అభ్యర్థి బొగ్గుల దస్తగిరి సమక్షంలో పార్టీలో చేరారు. వారికి విష్ణు కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు. వారితో పాటు 1,2,3,4 వార్డు సభ్యులు ఆంజనేయులు, క్రిష్ణయ్య, నాగరాజు, మహేశ్వరయ్యతో పాటు వంద వైసీపీ కుటుంబాలు టీడీపీలో చేరారు. టీడీపీలో చేరిన వారిలో యనగండ్ల వైసీపీ కార్యకర్తలు వెంకటేష్, నాగరాజు, గురుస్వామి, శంకర్‌గౌడ్, మురళీ, కుమార్ ఉన్నారు. కార్యక్రమంలో బెళగల్ మండలం మాజీ కన్వీనర్ తిమ్మప్ప, ఎంపీటీసీ ఈరన్నగౌడ్, మాజీ జడ్పీటీసీ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

- కోడుమూరు మండలం కల్లపారి గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు త్రివేద్ ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు జమ్మన్న(ఉపసర్పంచు భర్త), గోవింద్, పెద్దగిడ్డయ్య, వీరేష్, లక్ష్మన్న, లోకేష్, వీరన్న, ఈరన్న, గిడ్డయ్య, వాసు, బజారి తోపాటు దాదాపు 30మంది వైసీపీ కార్యకర్తలు విష్ణువర్ధన్‌రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు.
- కోడుమూరు మండలం పులకుర్తి గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు త్రివేద్ ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు కురువ గిడ్డయ్య, ఉప్పరి నాగేంద్ర, బోయరాముడు, గొల్లగోపాల్, క్రిష్ణదొడ్డి గోవింద్, గొల్లపెద్దయ్య, కడివెల్ల శివ, బోయ వెంకటేష్, రేగమాను రంగన్న, గోవింద్‌తో పాటు మరో 50మంది విష్ణువర్ధన్‌రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు.
- కోడుమూరు మండలం అనుగొండ గ్రామానికి చెందిన దాదాపు వందమంది (వైసీపీ సమన్వయకర్త, కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి వర్గం) వైసీపీ నాయకులు, కార్యకర్తలు విష్ణువర్ధన్‌రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. ఈసందర్భంగా విష్ణు మాట్లాడుతూ కోడుమూరులో టీడీపీ జెండాను ఎగర వేయాలన్నారు. అనంతరం అనుగొండ వాసులు విష్ణుకు శాలువ కప్పి ఘనం గా సత్కరించారు. టీడీపీలో చేరిన వారిలో రామలింగం, రామచంద్రుడు, బంకు పరమేష్, రామగిడ్డయ్య, దుబ్బన్న, సూరి, శేఖర్ ఉన్నారు.

లౌకిక వాదులు సీఏఏ నిలుపుదలకు కృషి చేయాలి



కొవ్వొత్తులతో నిరసన తెలుపుతున్న మీసాల సుమలత, మైనారిటీ మహిళలు

కర్నూలు(కల్చరల్), మార్చి 31: ముస్లింలపై వివక్షత చూపే పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ) అమలును నిలుపుదలకు లౌకిక వాదులు కృషి చేయా లని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ మహిళా ఐక్యవేదిక నగర అధ్యక్షురాలు మీసాల సుమలత అన్నారు. ఆదివారం రాత్రి నగరంలోని 48వ వార్డు రోజా వీధిలో కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సుమలత మాట్లాడుతూ లౌకిక శక్తులంతా ఏకమై పౌరసత్వ సవరణ చట్టాన్ని వ్యతిరేకించాలని, ప్రజా తంత్ర వాదులంతా ఈ మతోన్మాద చర్యలను ఖండించాలని అన్నారు.

వైసీపీని ఇంటికి పంపండి: వీరభద్రగౌడ్



మాట్లాడుతున్న వీరభద్రగౌడ్

దేవనకొండ , మార్చి31 : ప్రజా సంక్షేమాన్ని విస్మరించి దోచుకొని దాచుకొనే వైసీపీని ఎన్నికలలో ఇంటికి సాగనంపాలని ఆలూరు టీడీపీ అభ్యర్థి వీరభద్రగౌడ్ అన్నారు. ఆదివారం స్థానిక టీడీపీ కార్యాలయంలో కార్యకర్తలతో సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్ బీసీలని విస్మరించి పాలన సాగించారన్నారు. గత ఐదేళ్లలలో హంద్రీనీవా, వేదావతి, సాగునీటి ప్రాజెక్టులు అడుగు ముందుకు వేయలేదన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలు ఉనికే ప్రశ్నార్థకంగా మార్చేయడంతో అభివృద్ధి జాడలేకుండా పోయిందన్నారు. టీడీపీ ఆరు హామీలతో చంద్రబాబు గెలుపుతో రాష్ట్రంలో ప్రగతిపథాన నడుస్తుందన్నారు. నియోజకవర్గంలోని వేదవతి, హంద్రీనీవాలను పూర్తి చేస్తామన్నారు. మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్, బడిగింజల రంగన్న, రామారావునాయుడు, గుండ్లకొండ రాందాస్‌గౌడ్, మలకన్న, వీరేష్, రాజశేకర్‌గౌడ్, రాజగోపాల్‌గౌడ్, మల్లయ్య, డీల్లరు బండ్లయ్య తదితరులు పాల్గొన్నారు.

మద్దికెర: రాష్ట్రాన్ని ఐదేళ్లుగా ఎలాంటి అభివృద్ధి చేయని సైకో సీఎం జగన్ రెడ్డిని సాగనంపాల్సిన అవసరం ఎంతైనా ఉందని టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జి ఆకుల వేణుగోపాల్, మాజీ ఎంపీటీసీ పులిశేఖర్, మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి రామాంజులు అన్నారు. ఆదివారం మండలంలోని పెరవలి గ్రామంలో బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఉన్నారు.

ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించండి

దేవనకొండ, మార్చి 31 : ఇండియా కూటమి అభ్యర్థుల విజయానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య అన్నారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో ఆదివారం కార్యకర్తలతో సమావేశంలో ఆయన మాట్లాడారు. వచ్చే ఎన్నికలలో మతోన్మాద బీజేపీని ఓడించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మద్దిలేటిశెట్టి, నబిరసూల్, ఎస్ క్రిష్ణయ్య, సయ్యద్‌సుల్తాన్, పత్తికొండ, దేవనకొండ మండలాల కార్యదర్శులు రాజాసాబ్, నర్సారావ్, తిమ్మప్ప, కండప్ప, తదితరులు పాల్గొన్నారు.

రూ.44 లక్షలతో నిర్మించిన షెల్టర్ ప్రారంభం



జర్మనీ టెక్నాలజీతో నిర్మించిన షెల్టర్‌ను ప్రారంభిస్తున్న పీఠాధిపతి

మంత్రాలయం, మార్చి 31: మంత్రాలయం రాఘవేంద్రస్వామి మఠం ఆధ్వర్యంలో అన్నపూర్ణ భోజనశాల ముందు రూ.44 లక్షలతో జర్మనీ టెక్నాలజీతో నిర్మించిన షెల్టర్‌ను పీఠాధిపతి సుబుదేంద్రతీర్థులు శిలాఫలకాన్ని ఆదివారం ప్రారంభించారు. 200 అడుగుల పొడవు, 34 అడుగుల వెడల్పుతో జర్మనీ టెక్నాలజీతో షెల్టర్‌ను నిర్మించారు. కార్యక్రమంలో మఠం మేనేజర్ ఎస్‌కే శ్రీనివాసరావు, వెంకటేశ్ జోషి, ఈఈ సురేష్ కోనాపూర్, ఏఈ బద్రినాథ్, శ్రీపతాచార్, ఐపీ నరసింహమూర్తి, ద్వారపాలక అనంతస్వామి, ప్రకాషాచార్ పాల్గొన్నారు.

● మంత్రాలయం రాఘవేంద్రస్వామి మఠం ఆసుపత్రి అయిన సుజీంద్ర ఆరోగ్య వైద్యశాలలో ఐడీఏఆర్‌సీ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన ఉచిత వైద్యశిబిరాన్ని పీఠాధిపతి సుబుధేంద్రతీర్థులు ప్రారంభించారు. కార్యక్రమంలో మఠం మేనేజర్ ఎస్‌కే శ్రీనివాసరావు, శ్రీమఠం డాక్టర్లు సుధీంద్ర, విజయేంద్రాచార్ పాల్గొన్నారు.

ఎన్నికలు ప్రశాంతంగా జరుపుకోవాలి

పత్తికొండ టౌన్, మార్చి 31: ఎన్నికలను గ్రామాల్లో ప్రశాంతంగా వాతావరణంలో నిర్వహించుకోవాలని సీఐ మురళి మోహన్ ప్రజలకు సూచించారు. ఆదివారం మండల పరిధిలోని హోసూరు, అటికెలగుండు గ్రామాలో కేంద్ర బలగాలతో పోలీసు శాఖ గ్రామ పురవీధుల గుండా కవాత్తు ర్యాలీ నిర్వహించారు. ప్రజలు ఓటు హక్కును స్వేచ్ఛగా ఇష్టమైన వారికి వేసి ఎన్నికల ప్రశాంతతకు సహకరించాలన్నారు.

ఎన్నికల్లో వైసీపీని ఓడిస్తాం

వెల్దుర్తి, మార్చి, 31: వచ్చే ఎన్నికల్లో వైసీపీని ఓడిస్తామని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రెడ్డిపోగు భాస్కర్ అన్నారు. ఆదివారం పట్టణంలో స్థానిక ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో మండల అధ్యక్షుడు నాయకంటి దేవరాజు ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో 30 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం అలుపెరగని పోరాటాలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎమ్ఎస్‌పీ మండల అధ్యక్షుడు దేవదానం, సీనియర్ నాయకులు ఎర్రబజారు, ఐజయ్య, జిల్లా నాయకులు గిడ్డయ్య, హరి, సురేంద్ర, అంజి, రాజు, అయ్యస్వామి తదితరులు పాల్గొన్నారు.

వీరశైవులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి

ఎమ్మిగనూరు, మార్చి 31: రాష్ట్రంలో వీరశైవులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని ఏపీ జంగమ వీరశైవ హక్కుల పోరాట సమితి నాయకులు ఎండీ భద్రినాథ్‌స్వామి, కన్నె జగదీష్, మల్లికార్జున, విశ్వనాథ్‌గౌడు కోరారు. ఆదివారం ఎమ్మిగనూరు ఎన్నికల ప్రచారం కోసం వచ్చిన టీడీపీ అధినేత చంద్రబాబునాయుడును కలిసి వినతిపత్రం ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ 1983 నుంచి వీరశైవ జంగం కులస్థులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని కోరుతున్నామన్నారు. ప్రధానంగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, శ్రీశైల పాలక మండలిలో రాజకీయ ప్రాధాన్యతను కల్పించాలని చంద్రబాబును కోరినట్లు తెలిపారు.

బ్రహ్మోత్సవాలు విజయవంతం



ధర్మకర్తలను సన్మానిస్తున్న దృశ్యం

మద్దికెర, మార్చి 31: మండలంలోని పెరవలి గ్రామంలో రంగనాథస్వామి బ్రహ్మోత్సవాలు విజయవంతం కావడంతో ఆలయ ధర్మకర్తలను పలువురు సన్మానించారు. ఆదివారం దేవాలయ చైర్మన్ ఈడిగ దస్తగిరి గౌడు, ఆలయ ప్రధాన అర్చకులు రంగనాథాచార్యులు, ఈవో చంద్రశేఖర్ రెడ్డి సన్మానించారు. మార్చి 21న ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు ఆదివారంతో ముగిశాయని ఈవో తెలిపారు.

చంద్రబాబు సభకు తరలిన టీడీపీ నాయకులు

నందవరం, మార్చి 31: చంద్రబాబునాయుడు ప్రజాగళం సభకు నాయకులు, కార్యకర్తలు భారీగా వెళ్లారు. నందవరం నుంచి టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ దేశాయి మాధవరావు, నాగరారాజుగౌడు, గురురాజారావుల ఆధ్వర్యంలో అలాగే ముగతిలో టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈరన్నగౌడు, భార్గవ్‌యాదవ్, హలహర్విలో రైస్‌మిల్ నారాయణరెడ్డి, మాచాపురంలో కాశీంవలి, దర్మాపురంలో గోపాల్, జగ్గాపురంలో మాజీ ఎంపీటీసీ నరసింహులు, గట్లాల రంగన్న, నాగలదిన్నె టీ ఈరన్న, జబ్బార్, మహబూబ్, తుంగభద్ర గ్రామాల్లో గజేంద్రరెడ్డి, బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో తరలి వెళ్లారు.

చంద్రహాసం



అశేషంగా తరలి వచ్చిన జనం, మాట్లాడుతున్న చంద్రబాబు





చంద్రబాబుకు స్వాగతం పలుకుతున్న మంత్రాలయం టీడీపీ అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి

ఎమ్మిగనూరు రూరల్, మార్చి 31: టీడీపీ అధినేత, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు ఎమ్మిగనూరులో నాయకులు ఘన స్వాగతం పలికారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ఎమ్మిగనూరుకు 12.04 గంటలకు విచ్చేసిన ఆయనకు టీడీపీ జిల్లా అధ్యక్షుడు బీటీ నాయుడు, రాష్ట్ర కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్యే టీడీపీ అభ్యర్థి బీవీ జయనాగేశ్వర రెడ్డి, ఎంపీ సంజీవకుమార్, కే.ఈ శ్యాంబాబు, వీరభద్రగౌడు, రాఘవేంద్రరెడ్డి, దస్తగిరి, డాక్టర్ పార్థసారధి, విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి పంచలింగాల నాగరాజు, సోమనాథ్, తుగ్గలి నాగేంద్ర, బీజేపీ నాయకులు నీలకంఠ, జనసేనా పార్టీ లక్ష్మన్న వీరితో పాటు పలువురు నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నాయకులందరినీ ఆయన పేరుపేరును పలుకరించారు. అక్కడి నుంచి ప్రత్యేక వాహనంలో అన్నమయ్య సర్కిల్, ఆదోని బైపాసు రోడ్డు, శివ సర్కిల్, సోమప్ప సర్కిల్, శ్రీనివాససర్కిల్, సోమేశ్వర సర్కిల్ మీదుగా సభాస్థలి అయిన తేరుబజారుకు చేరుకున్నారు. అక్కడ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. సభ ముగిసిన వెంటనే మధ్యాహ్నం 2.34గంటలకు హెలిప్యాడ్ చేరుకున్నారు. మాజీ ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డితో పాటు పలువురు నాయకులు ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు. హెలికాప్టర్‌లో చంద్రబాబు ప్రకాశం జిల్లాకు వెళ్లారు. పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.



మాట్లాడుతున్న జయనాగేశ్వరరెడ్డి



చంద్రబాబును సన్మానిస్తున్న ముస్లిం మైనార్టీ నాయకులు

ప్రజాగళం సభకు భారీ జనం


ఎమ్మిగనూరు, మార్చి 31: సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మిగనూరు తేరు బజారులో నిర్వహించిన ప్రజాగళం సభకు నియోజకవర్గంలోని మూడు మండలాల్లోని గ్రామాల నుంచి, పట్టణం నుంచి టీడీపీ శ్రేణులు, ప్రజలు వేలాదిగా తరలి వచ్చారు. చంద్రబాబును చూసేందుకు ఆదోని రోడ్డులో ఉన్న హెలిప్యాడ్ గ్రౌండ్ జనంతో కిక్కిరిసిపోయింది. అలాగే శివ సర్కిల్, సోమప్ప సర్కిల్, ట్యాంక్‌బండ్ రోడ్డు, శ్రీనివాస సర్కిల్, సోమేశ్వర సర్కిల్‌లలో చంద్రబాబును చూసేందుకు ప్రజలు బారులు తీరి కనిపించారు. సభ ప్రారంభం కాకముందు నుంచే తేరుబజారుకు పట్టణంలోని 34 వార్డుల నుంచి వేలాది మంది మహిళలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, సామాన్య ప్రజలు వందల సంఖ్యలో కనిపించారు. షరాఫ్‌బజారు నుంచి తేరు బజారు వరకు సోమేశ్వర థియేటర్ నుంచి లక్ష్మీపేటలో మొదటి లైన్ టీడీపీ శ్రేణులతో కిక్కిరిపోయాయి. పట్టణంలోని ప్రధాన రహదారులు, వీధులన్నీ పసుపుమయంగా మారా యి.



సభకు తరలి వచ్చిన జనాలు



జెండాలతో ప్రదర్శిస్తున్న దృశ్యం





డప్పు వాయిస్తున్న కళాకారులు

చంద్రబాబును సన్మానించిన మైనార్టీలు, చేనేతలు

ఎమ్మిగనూరు టౌన్, మార్చి 31: ప్రజాగళం సభలో పాల్గొనేందుకు ఎమ్మిగనూరుకు వచ్చిన టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ను తేరుబజారులో టీడీపీ ముస్లిం, మైనార్టీ నాయకులు ముల్లాఖలీముల్లా, షాబిర్, తురేగల్ నజీర్‌లు చంద్రబాబుకు టోపి దరింపజేసి, శాలువతో ఘనంగా సన్మానించారు. అలాగే చేనేత వర్గీయులు, చేనేత టీడీపీ విభాగం నాయకులు సైతం చంద్రబాబును సన్మానించారు. చేనేత విభాగం నాయకులు మహేష్‌తో పాటు పలువురు నాయకులు చంద్రబాబుకు నూలుదారం లడితో సన్మానించారు.



ప్రజాగళంకు వస్తున్న నందవరం నాయకులు



చంద్రబాబుకు పూలబొకే ఇస్తున్న బస్తిపాటి నాగరాజు

పోలింగ్ సిబ్బందికి శిక్షణ నిర్వహించాలి



మాట్లాడుతున్న ఎస్టీయూ మండల ప్రధాన కార్యదర్శి సుధాకర్ బాబు

ఆదోని (అగ్రికల్చర్), మార్చి 31 : ఎన్నికల పోలింగ్ సిబ్బందికి డివిజన్ కేంద్రాలలోని శిక్షణా తరగతులు నిర్వహించాలని ఎస్టీయూ మండల ప్రధాన కార్యదర్శి సుధాకర్ బాబు కోరారు. ఆదివారం ఎస్టీయూ భవనంలో ముఖ్యనాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రాలలో పోలింగ్ శిక్షణా తరగతులు నిర్వహించడం వల్ల ఉద్యోగ ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. జిల్లా నలమూలల నుండి వ్యయ ప్రయాసలు కోర్చి ప్రయాణం చేసి శిక్షణ తరగతులకు హాజరు కావడం వల్ల వడదెబ్బకు అస్వస్థత గురవుతున్నారన్నారు. డివిజన్ కేంద్రాలలోని శిక్షణ తరగతులు నిర్వహిస్తే మంచిదని కోరారు. పోలింగ్ కేంద్రాలలో మహిళ ఉద్యోగులకు సౌకర్యాలు కల్పించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు మహదేవప్ప, వేణుగోపాల్, సుంకన్న, రామాంజనేయులు, రామకృష్ణ రామ్మోహన్ రెడ్డి, అంజనేయ, భాస్కర్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్ ముగిశాక గ్రామ పంచాయతీ వేలాలు

పత్తికొండ టౌన్, మార్చి 31: పత్తికొండ మేజర్ గ్రామ పంచాయితీకి నిర్వహించాల్సిన దినసరి కూరగాయల మార్కెట్, బస్టాండు పార్కింగ్, వారపు సంత సంబంధించిన వేలాలను ఎన్నికల కోడ్ ముగిశాక నిర్వహిస్తున్నట్లు మేజర్ గ్రామ పంచాయతీ ఈవో నరసింహులు తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం సంబంధించిన వేలాలు మార్చి 20న నిర్వహించాల్సి ఉండగా. ఎన్నికల కోడ్ అమలులో రావడంతో ఆ వేలాలను వాయిదా వేయడం జరిగిందన్నారు.

సాగు నీటి సమస్యపై రాజకీయ పార్టీలు వైఖరి తెలపాలి

దేవనకొండ, మార్చి 31: మండలంలోని హంద్రీనీవా పనులు పెండింగ్ వల్ల పూర్తిస్థాయిలో రైతులకు సాగునీరు అందడం లేదని రాజకీయ పార్టీల వైఖరి ఎంటో తెలియజేయాలని సీపీఎం జిల్లా నాయకులు వీరశేకర్ అన్నారు. మండలంలో దాదాపు 50 వేల ఎకరాలకు సాగునీరు అందాల్సి ఉండగా కేవలం 20వేల ఎకరాలకు కూడా నీటి పంపిణీ సక్రమంగా జరగడం లేదన్నారు. ఎన్నికల ముందు నాయకుల హామీలు గాలీ మాటలుగా మారాయన్నారు. హంద్రీనీవా పెండింగ్ పనులు పూర్తి చేసి 50 వేల ఎకరాలకు సాగునీరు అందించేలా పనులు పూర్తి చేస్తామని స్పష్టమైన హామీలు రాజకీయ పార్టీలు ఇవ్వాలని సీపీఎంగా డిమాండ్ చేశారు.

మాటలు తప్ప అభివృద్ధి ఎక్కడ?: కేఈ



మాట్లాడుతున్న కేఈ శ్యాంబాబు

పత్తికొండ, మార్చి 31: ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ హయంలో పత్తికొండ నియోజకవర్గంలో అభివృద్ధి మాటల్లో తప్ప చేతల్లో జరగలేదని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేఈ శ్యాంబాబు విమర్శించారు. పత్తికొండ టీడీపీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. టీడీపీ హయాంలో హంద్రీనీవా ద్వారా 68 చెరువులకు నీరునింపే కార్యక్రమం పనులు 70శాతం పూర్తి చేశామన్నారు. రూ 300 కోట్లతో మిగిలిన పనులను పూర్తిచేసి స్వయంగా ముఖ్యమంత్రి జగన్ ప్రారంభించినా నియోజకవర్గంలో ఇప్పటివరకు ఒక్కచెరువుకు నీరు చేరలేదన్నారు. టమోటా జ్యూస్‌ఫ్యాక్టరీ ప్రారంభిస్తున్నామని గొప్పలు చెప్పిన ముఖ్యమంత్రి, స్థానిక ఎమ్మెల్యే పూజా కార్యాక్రమాలతో ఆ పనులకు మంగళం పాడారని విమర్శించారు. తన పుట్టినరోజు గిఫ్టుగా పత్తికొండ పట్టణ రహదారి విస్తరణ పూర్తి చేస్తానని గొప్పలు చెప్పిన ఎమ్మెల్యే శ్రీదేవి 5 పుట్టిన రోజులు పోయిన ఆ పనులు ఎందుకు పూర్తి చేయలేకపోయారో చెప్పాలన్నారు. బొందిమడుగుల వద్ద హైపర్ బ్రిడ్జిని నిర్మిస్తామని కోతలు కోసిన స్థానిక ఎమ్మెల్యే ఇప్పటి వరకు బ్రిడ్జి కాదు కదా కూలిన బ్రిడ్జి వద్ద వాహనాలు వెళ్లేందుకు సరైన ప్రత్యామ్నాయ రహదారిని కూడా ఏర్పాటు చేయలేకపోయిందిని ఎద్దేవా చేశారు. ఆయనతో పాటు టీడీపీ నాయకులు బత్తిన వెంకట్రాముడు, తుగ్గలి నాగేంద్ర, హోటల్ శ్రీనివాసులు, సుబ్బరాయుడు, జ్ఞానేశ్వర్‌గౌడ్ పాల్గొన్నారు.

● రాజకీయంగా ఎదుర్కోలేక ఎమ్మెల్యే శ్రీదేవి అనుచరులు పులికొండ గ్రామంలో జనసేన ఇన్‌చార్జి రాజశేఖర్ తల్లిదండ్రుల దుకాణాన్ని పెట్రోల్ పోసి తగలబెట్టారని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేఈ శ్యాంబాబు ఆరోపించారు. ఆదివారం జనసేన రాజశేఖర్‌తో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. రాజశేఖర్‌ను రాజకీయంగా ఎదుర్కోలేక గ్రామంలో ఆయన తల్లిదండ్రులు నడుపుకుంటున్న దుకాణాన్ని తగలబెట్టడం దారుణమన్నారు. వచ్చే ఎన్నికలలో ప్రజలే ఓటుద్వారా ఎమ్మెల్యేకు బుద్ధిచెబుతారని అన్నారు.

టీడీపీలో చేరిన పోతుగల్లు వైసీపీ నాయకులు

క్రిష్ణగిరి, మార్చి 31: పోతుగల్లు గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు పత్తికొండ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి కేఈ శ్యాంబాబు సమక్షంలో ఆదివారం తెలుగుదేశం పార్టీలో చేరారు. పత్తికొండ టీడీపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో తెలుగు గోపాల్, తెలుగు తెలుగు రవి, తెలుగు నాగార్జున, తెలుగు వెంకటేష్, సంగాల గిరిబాబుతోపాటు మరికొన్ని కుటుంబాలు పార్టీలో చేరాయి. మండల టీడీపీ అధ్యక్షుడు కటారుకొండ మర్రి శ్రీరాములు, మండల తెలుగు యువత అధ్యక్షుడు బోయ బొంతిరాళ్ళ మహమ్మద్ రఫీ, సోమలింగన్న గౌడ్, బ్రహ్మయ్య నాయుడు పాల్గొన్నారు.

కవికి సన్మానం

ఆలూరు, మార్చి 31 : కన్నడ సాహిత్య పరిషత్ ఆంధ్రప్రదేశ్ గడినాడ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సత్యసాయి జిల్లా హిందూపురంలోని కేహెచ్ ప్యారడైజ్ ఫంక్షన్ హాలులో నిర్వహించిన కన్నడ సాహిత్య కవి సమ్మేళనంలో ఆలూరు మండలం కమ్మరచేడు గ్రామానికి చెందిన యువ కవి ఎం రాజశేఖర్‌కు పురస్కారం అభించింది. తీరని నీటి కష్టాలు అనే విభిన్నమైన అంశంపై తనదైన శైలిలో కవితాగానం చేసినందుకుగాను కన్నడ సాహిత్య పరిషత్ ఆంధ్రప్రదేశ్ సంఘం అధ్యక్షులు అంజన్ కుమార్, కవి సమ్మేళన సభ అధ్యక్షులు డా శివన్న జ్ఞాపికతో సత్కరించారు. యువకవి రాజశేఖర్‌ను కవులు, మిత్రులు, గ్రామస్తులు అభినందించారు.

అత్యుత్సాహం ప్రదర్శించిన పోలీసులు

ఎమ్మిగనూరు, మార్చి 31 : చంద్రబాబు ప్రజాగళం సభ సందర్భంగా కొంత మంది పోలీసులు అత్యుత్సాహాన్ని ప్రదర్శించారు. హెలిప్యాడ్ దగ్గర విలేకర్లను, టీడీపీకి చెందిన కొంతమంది ముఖ్య నాయకులను గ్రౌండ్‌లోకి వెళ్లకుండా అడ్డుకున్నారు. అలాగే తేరుబజారు ప్రాంతంలో చంద్రబాబు సభాస్థలికి రాకముందే సోమేశ్వర సర్కిల్ ప్రాంతంలో చెట్ల నీడన, భవనాల వరండాల వద్ద ఉన్న వారిని అక్కడి నుంచి బలవంతంగా పంపించి వేశారు. అలాగే సర్కిల్‌లో నుంచి మరో వీధికి వెళ్లకుండా జనాన్ని కట్టడి చేశారు. విలేకర్లను తేరుబజారులోకి వెళ్లకుండా ఓ దిగువ శ్రేణి పోలీసు అధికారి తోస్తూ దురుగా ప్రవర్తించారు. ఇలా సభాస్థలి ప్రాంతానికి ప్రధాన రహదారి గుండా వెళ్లనీయకపోవడంతో పట్టణంలోచి చివరి వీధుల నుంచి సభాస్థలికి చేరుకోవాల్సి వచ్చింది. ఇదే పరిస్థితి హెలిప్యాడ్ దగ్గర సైతం చోటు చేసుకుంది.